వినియోగదారుల హక్కుల చట్టంపై

## అవగాహన కల్పించాలి

8

చట్టం వినియోగానికి సాంకేతిక పరిజ్ఞానం జోడించాల్సి ఉంది

ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్


18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# ఎన్టీఆర్ - కృష్ణా

బుధవారం 25 డిసెంబర్ 2024 పేజీలు 8














# క్రాంతికాలేజ్‌లో క్రిస్మస్ వేడుకలు



చల్లపల్లి - మేజర్ న్యూస్ : విజయ క్రాంతి జూనియర్, డిగ్రీ కాలేజ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. నిస్సహాయులపై కరుణ, పాటివారిపై ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని అన్నారు. ఏసుక్రీస్తు ప్రేమను అందరికీ చూపడమే నిజమైన క్రిస్మస్ అని తనను తాను ప్రేమించినట్లే పొరుగు వారిని ప్రేమించాలన్నారు. క్రీస్తు బోధనలు పాటిస్తే గొప్పవారు అవుతారని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ తాత అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్, పాస్టర్ రాజరత్నం, పాస్టర్ చైతన్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి




ఘంటసాల, మేజర్ న్యూస్: పార్లమెంట్ లో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం ను నిరసిస్తూ మంగళవారం ఘంటసాల సత్రం సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఘంటసాల లో సిపిఎం సీనియర్ నాయకుడు వాకా రామచంద్రరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన ద్వారా భారతదేశానికి భిన్నత్వంలో ఏకత్వం సాధ్యమైందన్నారు. 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుస్మృతి ని దహనం చేశారని గుర్తు చేశారు. భాజపా కేంద్ర ప్రభుత్వం మళ్లీ భారతదేశంలో మనువాద సిద్ధాంతాలను అమలు చేయడానికి చూస్తున్నారని విమర్శించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, అలాగే వెంటనే ఆయన కేంద్ర హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మెడంకి వెంకటేశ్వరరావు, కంచర్ల నాగరాజు, బలె రమేష్, పెడిగే ఆదాం, లైలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్రిత సాయి విద్యార్థిని ప్రతిభ



కంచికచర్ల డిసెంబర్ 24 మేజర్ న్యూస్ : అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని సులోచన రాణి విజయవాడలో నిర్వహించిన ఫాషన్ వీక్‌లో అవార్డు కైవసం చేసుకుందని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.రామ మోహన రావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడ లో మోడల్ ఆఫ్ ది ఇయర్ రన్‌వే ఫ్యాషన్ వీక్ ఘనం గా జరిగింది. స్వర్ణ కన్వెన్షన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో రన్ వే ఫ్యాషన్ వీక్ విభాగం లో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి మొత్తం 25 మంది విద్యార్థులు పోటీ పడగా అమ్రిత సాయి విద్యార్థిని బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న ఈఈఈ విభాగానికి చెందిన సులోచన రాణి రెండవ స్థానం కైవసం చేసుకుందని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు విద్యార్థినికి మెడల్, ప్రశంసా పత్రం అంద చేసారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యం.శశిధర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పోటీతత్వం, సృజనాత్మకత వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో విద్యార్థిని సులోచన రాణిని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ మోహన రావు,ప్రిన్సిపాల్,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

## క్రైస్తవ సోదరలకు శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ : ప్రేమ, కరుణ, క్షమాగుణాలను తన జీవిత సందేశంగా మానవాళికి అందించిన ఏసు క్రీస్తు జన్మించిన పర్వదినం క్రిస్మస్. ఈ పవిత్ర పండుగ తరుణాన క్రైస్తవ మత ఆరాధకులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు. సామాజిక విలువలు చైతన్యవంతం కావాలంటే క్రీస్తు బోధించిన శాంతి, సహనం, ఔదార్యం సర్వదా ఆచరణీయం. ప్రతి మనిషి ఎంతో కొంత పరోపకార గుణం అలవరుచుకోకపోతే జీవితానికి అర్థం ఉండదని క్రైస్తవం బోధిస్తుంది. ఈ క్రిస్మస్ పర్వదినాన నియోజకవర్గ ప్రజలందరూ శాంతి, సౌభాగ్యాలతో విలసిల్లాలని కోరుతున్నాను.

## ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, డిసెంబరు 24 మేజర్ న్యూస్ : పట్టణంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వగృహంలో క్రీస్తు జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు సామినేని ఉదయభాను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయ ప్రేమ, కరుణ ద్వారా విశ్వ మానవాళిలో ఆనందం నింపిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన అన్నారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని క్రైస్తవ సోదరులకు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన కోరారు.

## పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన ఏసీపీ తిలక్



నందిగామ, డిసెంబర్ 24, మేజర్ న్యూస్: పట్టణంలో పోలీస్ స్టేషన్‌లో మంగళవారం వార్షిక తనిఖీ సందర్భంగా ఏసిపి నందిగామ డివిజన్ ఏసిపి తిలక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వైవిఎల్ నాయుడు, ఎస్సై అభిమన్యు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వార్షిక క్రైమ్ రేటు, పోలీస్ స్టేషన్ పనితీరు చూసి సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ఏసీపీ తిలక్ మాట్లాడుతూ ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి మోసపోకుండా ఉండాలని అలానే ప్రజలు ఏదైనా ఇబ్బంది కలిగి పోలీస్ స్టేషన్ కి వస్తే త్వరితగతిన సానుకూలంగా స్పందించి చట్టపరమైనటువంటి చర్యలు వెంటనే తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయ్యప్పస్వామి వారికి వెండి కవచం బహుకరణ



కోడూరు: మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వామి దేవాలయంలోని మూలవిరాట్ కు అలకరించేందుకు రూ. 1,50,000 విలువ గల వెండి కవచాన్ని గ్రామానికి చెందిన పూతబోయిన సూర్య ప్రకాశరావు బహుకరించారు. మంగళవారం ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త బడే బావన్నారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరు శ్రీను గురుస్వామి లకు ఈ వెండి కవచాన్ని అందజేశారు. అనంతరం అయ్యప్ప స్వామి వారికి అర్చకులు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ కార్యదర్శి ఇంకొల్లు అశోక్ మహరాజ్, కమిటీ సభ్యులు మత్తి సూరిబాబు, వడ్డే ఎర్ర బుజ్జి,తోట శ్రీనివాసరావు,మరియు కొట్టు రమేష్,యనమదల సుబ్బారావు పాల్గొన్నారు.

## రహదారిపై మట్టిని తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది



కోడూరు మేజర్ న్యూస్ : వర్షం కారణంగా మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఏర్పడిన బురద మట్టి తొలగించే కార్యక్రమం స్థానిక పంచాయతీ వారు చేపట్టారు. రకరకాల వాహనాలు రాకపోకలతో రోడ్డుపై బురద పరుచుకుని వర్షాలు పడిన సమయంలోని వివిధ వాహన దారులకు ప్రమాదాలు జరుగుతున్నాయనే కారణం తెలుసుకున్న కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైనీ, కార్యదర్శి.బి.శేషగిరి తక్షణమే స్పందించి రోడ్డు పైన ఉన్న మట్టిని పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వాహనదారులు పంచాయతీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారానికి దోహదం



మొవ్వ (డిసెంబర్ 24) మేజర్ న్యూస్: ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులో ఎంతో దోహదప డతాయని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు అన్నారు. మంగళవారం పెద్ద ముత్తేవి గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల గ్రామసభకు డిఆర్ఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు జరిగిన భూముల రీసర్వే లో తప్పులు తడకలను సరిదిద్దుకోవడానికి ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగ పరచుకోవాలని చంద్రశేఖర రావు సూచించారు ఈ సంద ర్భంగా రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సదస్సులో మండల ప్రత్యేక అధికారి విజయవర్ధన్ రావు, తహసిల్దార్ కే మస్తాన్, డిప్యూటీ తహసిల్దారులు జగన్మోహన్రావు, సిహెచ్ రఘురాం, మండల సర్వేయర్ ఏ కిషోర్ బాబు, ఆర్ ఐ ఏ విజయదుర్గా, వీఆర్వో జీ తిరుమలరావు, సచివాలయం సర్వేయర్ షేక్ షర్మిల పలువురు రైతులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు అందరూ ఆనందంగా జరుపుకోవాలి

### సర్పంచ్ వేల్పుల సునీత



కంచికచర్ల డిసెంబర్ 24 మేజర్ న్యూస్ : క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని అందరూ ఆనందంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత ఆకాంక్షించారు. మంగళవారం సర్పంచ్ వేల్పుల సునీత క్రిస్మస్ గురించి కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశమన్నారు. మానవుల ప్రతి ఒక్కరు సత్యం పై నడిచేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారన్నారు. చెడు నుంచి మంచికి, దురాశ నుండి దాతృత్వం త్యాగాలకు ఏసుక్రీస్తు బాటలు వేశారని అభివర్ణించారు. ఏసుక్రీస్తు బోధనలు మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తున్నాయని ప్రతి ఒక్కరు క్రీస్తు నడిపించే మార్గంలో పయనించాలని సర్పంచ్ కోరారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




వీరులపాడు, డిసెంబర్ 24, మేజర్ న్యూస్: మండలం లోని చౌటపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు కు నందిగామ రెవిన్యూ డివిజనల్ ఆదికారి కే బాలకృష్ణ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామలో గల రైతులు వారి సమస్యలను రెవిన్యూ సదస్సులో నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి, తహసీల్దార్ వీరుల్లపాడు వారికి అర్జీల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో బాలకృష్ణ మాట్లాడుతూ సదస్సులో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కారం చేసి సదరు పరిష్కారాన్ని ఎండోర్స్మెంట్ ద్వారా ప్రజలకు తెలియజేయలన్నారు.రెవిన్యూ సదస్సులను రైతులు ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వీరుల్లపాడు తహసీల్దార్ హుస్సేన్,డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే అభివృద్ధి సాధ్యం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు విజయవాడ భారతి నగర్ 3వ లైనులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.14 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి చొరవ తీసుకున్న స్థానిక కార్పొరేటర్ సాంబశివరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.గత పాలకులు విజయవాడ నగరాన్ని అభివృద్ధికి దూరం చేశారని, కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు.వారి పాపాల కారణంగానే బుడమేరు వరదలతో విజయవాడ నగరం అతలాకుతలమైందన్నారు. బుడమేరు కాలువ గట్లపై నుండి మట్టి తవ్వుకుని అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. అంత పెద్ద స్థాయిలో వరదలు ముంచెత్తినా. తన కార్య దక్షత, చొరవతో పది రోజుల్లో నగరం మొత్తాన్ని యథా స్థితికి తీసుకొచ్చారు. ఎప్పుడూ ఎక్కడా ఏ ఒక్కరూ ఇవ్వని విధంగా బాధిత కుటుంబాలకు ప్యాకేజీ ఇచ్చారు.గత పాలకులు 15వ ఆర్థిక సంఘం నిధులు దారిమళ్లించారు. రోడ్లు, డ్రైనేజీలు గాలికి వదిలేశారు. కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని జగన్ రెడ్డి అండ్ కో నాశనం చేసింది.కానీ ఈ రోజు మాత్రం

## గత ఐదేళ్లలో రోడ్లపై తట్ట మట్టి కూడా వేయలేకపోయారు

## కేంద్రం ఇచ్చే నిధుల్ని కూడా దారిమళ్లించారు

## ఇప్పుడు చేస్తున్న అభివృద్ధిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు

## జగన్ రెడ్డి అండ్ కో కుట్రపూరితంగా అమరావతిని దెబ్బతీశారు

## కూటమి ప్రభుత్వం రాగానే అమరావతి పరుగులు పెడుతోంది

## విజయవాడ భారతి నగర్‌లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

పిలిస్తే పలికే ప్రభుత్వం వచ్చింది. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణాలు, అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు.కేంద్రం నుండి భారీగా నిధులు తీసుకొస్తున్నాం.అమృత్ పథకం కింద నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అమరావతి గురించి కొంత మంది చేతకాని దద్దమ్మలు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. మ్యాచింగ్ గ్రాంట్స్ కూడా ఇవ్వని కారణంగా పనులు నిలిచిపోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే సుమారు రూ.50 వేల కోట్లతో అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసి చూపిస్తుంది. ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన గుంతలు పూడ్చివేత చేపట్టాం. రోడ్ల నిర్మాణాలు చేస్తున్నాం. సంక్రాంతి నాటికి గుంతలు రహిత రాష్ట్రం లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. త్వరలోనే ఇళ్ల నిర్మాణాలకు కూడా శ్రీకారం చుట్టబోతున్నాం. ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడులు తీసుకొస్తాం. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# నాపరాయి పరిశ్రమను కాపాడండి

## అక్రమ రవాణా విషయంలో కఠిన చర్యలు తీసుకోండి

## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన కడప జిల్లా నాపరాయి క్వారీ నిర్వాహకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రసిద్ధి చెందిన నాపరాయి పరిశ్రమను ఆదుకోవాలంటూ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రిని కడప జిల్లాకు చెందిన నాపరాయి క్వారీ నిర్వాహకులు కలిశారు. స్థానిక మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డితో కలిసి మంత్రి కొల్లు రవీంద్రను కలిశారు. సమావేశంలో గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ విధానాలతో నాపరాయి పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. రాయల్టీ చెల్లింపులకు క్వారీ యజమానులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గం, ఆ చుట్టూ పక్క ప్రాంతాల్లో నాపరాతి గనులకు సంబంధించి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులకు వివరించారు. కన్సిడరేషన్ ఫీజుల కారణంగా గనుల యజమానులు,కార్మికులు రోడ్డున పడే పరిస్థితి తలెత్తిందని అన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంత్రి కొల్లు రవీంద్రకు నాపరాయి క్వారీల నిర్వాహకులతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వినతిపత్రం అందించారు.నాపరాయి క్వారీ యజమానులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్మికులు ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేక దృష్టితో చూసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నతాధికారులతో చర్చించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళామన్నారు. పర్యావరణ అనుమతుల విషయంలో కూడా సానుకూలమైన నిర్ణయం వెలువడేలా చూస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# వినియోగదారుల హక్కులు, చట్టాలపై, అవగాహన అవసరం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రతీ పౌరుడు వినియోగదారుడే నని, వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినియోగదారుల అవగాహన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. ప్రతీ పౌరుడు చట్టాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించే దిశగా వినియోగదారుల అవగాహన సదస్సులు నిర్వహించి వినియోగ దారుల హక్కులను తెలియజేస్తున్నట్లు చెప్పారు.పాలథిన్ కవర్లు,ప్లాస్టిక్ బాక్స్ ల్లోని తినుబండారాలు, రోడ్లపై బండ్ల వద్ద తయారయ్యే కలుషిత ఆహార పదార్థాలతో కేన్సర్ వంటి రోగాలు వచ్చే అవకాశం ఉందని జాయింట్ కలెక్టర్ గుర్తుచేశారు. ఇటీవల సైబర్ క్రైం నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ – కామర్స్ మోసాలకు గురికాకుండా వినియోగదారులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కళాశాల, పాఠశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి విజేతలకు జాయింట్ కలెక్టర్ నగదుతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగించే గోడపత్రాలను, మేలుకొలుపు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

తొలుత వివిధ శాఖల ప్రదర్శన స్టాళ్లను తిలకించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. పార్వతి, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ టి. రాజేంద్రప్రసాద్, ఇది సేఫ్టీ ఆఫీసర్ గోపాలకృష్ణ, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రతినిధి వేము కోటేశ్వరరావు, వినియోగదారులు, విద్యార్థులు, వాలంటరీ ఆర్గనైజేషన్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం,త్యాగం. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని వైయస్ జగన్ పేర్కొన్నారు. తద్వారా,మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు.దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం,త్యాగాలకు జీసస్ బాటలు వేశారని తెలిపారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు.

## జీసస్ మానవుడిగా జన్మించిన రోజు క్రిస్మస్

### బీసీ నాయకులు అరివెల్లి బలరాముడు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన రోజును ప్రపంచ మంతా క్రిస్మస్ గా జరుపుకుంటున్నామని, క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మనిషిని నిరంతరం సన్మార్గంలో నడిపించే దైవికమైన ఒక భావన అని అఖిల భారత బీసీ సమాఖ్య పశ్చిమగోదావరి జిల్లా ప్రచార కార్యదర్శి అరివెల్లి బలరాముడు అన్నారు. క్రీస్తు జన్మించి నేటికీ 2 వేల ఏళ్ళు దాటిన కరుణామయుడుగా క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నారని అన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి,అమానుసత్వం నుంచి మానవత్వానికి,చెడు నుంచి మంచికి,దురాశ నుంచి దాతృత్వం త్యాగాలకు జీసస్ తన జీవితం ద్వారా బాటలు వేశారని, క్రీస్తు దయ కృపా తో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని బలరాముడు అన్నారు.సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ,ఆకాశమంత సహనం,అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం ఇవి జీసస్ తన జీవితం ద్వారా మనకు ఇచ్చిన సందేశాలనీ బలరాముడు అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు,క్రైస్తవ సోదరులకు ప్రతీ ఒక్కరికీ తన హృదయపూర్వక శుభాకాంక్షలు బలరాముడు తెలిపారు.

## కృష్ణాజిల్లా ఆరోగ్య అధికారిగా డాక్టర్ సర్మిష్ట



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా నూతన ఆరోగ్య అధికారిగా నియమించబడ్డ డాక్టర్ సమిష్ఠ ఈ రోజు డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు డాక్టర్ సర్మిష్టను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఈవీఎంల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సాధారణ తనిఖీలలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ టీవీ కెమెరాల వ్యవస్థను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పటిష్ట పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీలో డిఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకాలు సహించేది లేదు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పులిగడ్డ ఆక్విడెక్ట్ పరిధిలో ఇసుక తవ్వకాలను సహించబోనని అలా జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్. మంగళవారం మండలం పులిగడ్డ ఆక్విడెక్టు పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాన్ని అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. వాల్టా చట్టం ప్రకారం సాగునీటి కట్టడాలకు 500 మీటర్ల లోపు ఇసుక తవ్వకాలు జరపరాదని నిబంధనలు ఉంటే 100 మీటర్లలో తవ్వకాలు జరుగుతుంటే చూస్తూ కూర్చోవడం, చర్యలు చేపట్టకపోవడం పట్ల అధికారులుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతుంటే చర్యలు చేపట్టకపోవడమేమిటని నిలదీశారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చర్యలు ఆదేశించారు. నిధుల్లో జరిగే తవ్వకాల వ్యవహారాలకు సంబంధించిన శాఖల అధికారులు శ్రద్ధ, బాధ్యతలతో మెలగాలని స్పష్టం చేశారు. దివిసీమలోని మూడు మండలాలకు సాగు, తాగునీరు అందించే ఆక్విడెక్ట్ పరిరక్షణ కోసం ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలు జరుగకూడదని గత వైసీపీ ప్రభుత్వంలో తాము పోరాటం చేశామన్నారు. ఆక్విడెక్ట్ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఇటీవల రూ.కోటికి పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు అందరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు, ఎస్ఐ కే.శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకుంటున్న మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ కృష్ణాజిల్లా తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, మచిలీపట్నం టౌన్ తెలుగు రైతు అధ్యక్షులు ఆళ్ల మాధవ, మచిలీపట్నం టౌన్ తెలుగు రైతు సెక్రెటరీ బడే రమణ పాల్గొన్నారు.

# 28న మెగా వికసిత్ భారత్ జాబ్‌మేళా



### ఎస్ఎస్‌సీ నుంచి బీటెక్, పీజీ వరకు ఉద్యోగావకాశాలకు వేదిక

### పోస్టర్లను ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబరు 24, మేజర్ న్యూస్ :** ఈ నెల 28న నిర్వహించనున్న మెగా వికసిత్ భారత్ జాబ్ మేళాకు సంబంధించిన సమగ్ర సమాచార పోస్టర్లను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. విజయవాడ, మొగల్రాజపురంలోని వీరమాచనేని పెద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందని.. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నట్లు వెల్లడించారు. యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అర్హత ఉన్న వారికి వివిధ కంపెనీలు ఉద్యోగాలు కల్పించనున్నట్లు వివరించారు. 50కి పైగా సంస్థల్లో దాదాపు మూడు వేల ఖాళీలు అందుబాటులో ఉన్నాయని, ఔత్సాహిక అభ్యర్థులు https://vikasajobs.com/jobmela_register.php?idR%690 లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు. పూర్తి వివరాలకు 77993 76111, 93815 30964 నంబర్లకు ఫోన్ చేయొచ్చన్నారు. జాబ్ మేళాను సద్వినియోగం చేసుకునేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. కార్యక్రమంలో వికాస పీడీ కె.లచ్చారావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఈజీపీ.. ఉపాధికి ఊతం, ఉన్నతికి మార్గం..



### 2025, జనవరిలో కార్యక్రమంపై స్పెషల్ డ్రైవ్

### నియోజకవర్గాల వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు

### వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 దిశగా సమష్టిగా అడుగేద్దాం

### విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబరు 24, మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధితో పాటు మరో పదిమందికి ఉపాధి చూపేందుకు, జీవితంలో ఉన్నతికి ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపీ) ఉపయోగపడుతుందని.. కార్యక్రమంపై రానున్న జనవరిలో నియోజకవర్గాల వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్పర్ డా. జి.లక్ష్మీశ.. పీఎంఈజీపీపై పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, డీఆర్‌డీఏ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రా, వికసిత్ ఎన్‌టీఆర్ జిల్లా కోసం సమష్టిగా అడుగులేద్దామని పేర్కొన్నారు. యువత ఆసక్తికి అనుగుణంగా స్వయం ఉపాధి మార్గాలను చూపడం ద్వారా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ క్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో క్రెడిట్ లింక్డ్ రాయితీ పథకమైన పీఎంఈజీపీపై పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనికత అయిన వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్ సాకారం దిశగా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. అన్ని రంగాల్లో ఎన్‌టీఆర్ జిల్లా ఆదర్శవంతంగా నిలిచేలా కృషిచేస్తున్నట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు.

**చేయిపట్టి నడిపించాలి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

పారిశ్రామికంగా, ఉపాధి కల్పన పరంగా జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వయం ఉపాధి పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపించాలని అధికారులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. జిల్లాలో దాదాపు 40 వేల ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయని.. ఒకవైపు వృద్ధికి చోదక శక్తి అయిన ఎంఎస్‌ఎంఈల అభివృద్ధిపై దృష్టిసారిస్తూనే మరోవైపు యువతను పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. పీఎంఈజీపీపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించి బిజినెస్ ఆలోచన మొదలు, ప్రాజెక్టు రూపకల్పన, దరఖాస్తు విధానం, రాయితీ, రుణ సదుపాయం, మార్కెటింగ్ అవకాశాలు, యూనిట్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక.. ఇలా ప్రతి అంశంపైనా అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. పీఎంఈజీపీ ద్వారా దాదాపు 1,056 రకాలకు సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశముం దని వివరించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 సాధన దిశగా వివిధ శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేసి జిల్లాను ముందంజలో నిలుపుదామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

# భవాని దీక్షల విరమణ బందోబస్త్‌ను స్వయంగా పర్యవేక్షిస్తున్న సీపీ







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** భవాని దీక్షల విరమణ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మంగళవారం దుర్గా ఘాట్ సమీపంలోని మోడల్ గెస్ట్ హౌస్ లోని కమాండ్ కంట్రోల్‌లో సి.సి.కెమెరాల ద్వారా, డ్రోన్ కెమెరాల లైవ్ వీడియోల ద్వారా అన్ని ముఖ్య ప్రదేశాలలో భక్తుల రద్దీని పరిశీలించి ఆయా సెక్టార్ లో విధులు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. అస్త్రం యాప్ ద్వారా నగరంలోని ట్రాఫిక్ రద్దీని పరిశీలించి ట్రాఫ్ఫిక్ అధికారులకు సూచనలు ఇస్తూ అప్రమత్తం చేసారు. ఈ క్రమంలో పోలీస్ కమీషనర్ మోడల్ గెస్ట్ హౌస్ లోని కమాండ్ కంట్రోల్‌లో విధులు నిర్వహిస్తున్న ఫైర్, ఎలక్ట్రిసిటి, రెవెన్యూ, హెల్త్, దేవస్థాన, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో వారు చేస్తున్న విధులపై, భవాని భక్తులు వారి ప్రయాణం సులభతరం చేయడానికి ఇంకా ఎటువంటి చర్యలు తీసుకుంటే బాగుంటుంది అనే విషయం పై కూలకుషంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా చైల్డ్ మానిటరింగ్ సిస్టంను విరివిగా భవాని భక్తులు వారి పిల్లల కోసం వినియోగించేలాగా అందరికి అవగాహన కల్పించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. గౌతమి షాలి, టెంపుల్ ఈ ఓ కే.ఎస్.రామారావు, ఎ.డి.సి.పి. జి.రామకృష్ణ, ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటికే వేయాలి



## విద్యావంతుడైన ఆలపాటినే గెలిపించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా ఆలపాటి రాజాను గెలిపించాలని ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక గాంధీక్షేత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పట్టభద్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజాకు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఓటర్లు బ్యాలెట్ పేపరుపై పోలింగ్ బూత్ లో ఇచ్చే పెన్నుతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరు పక్కన ఒకటి అంకె వేయాలని సూచించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు, వృత్తి, వ్యాపారాల్లో స్థిరపడిన గ్రాడ్యుయేట్లు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాదును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఆలపాటి రాజాను గెలిపించాల్సిన బాధ్యత కూటమి నాయకులతో పాటు ప్రతి ఒక్క పట్టభద్రుని పై ఉందన్నారు. వైసీపీ ఐదేళ్ల అధికార కాలంలో ఎలాంటి వారిని శాసన మండలికి పంపిందో ప్రజలందరికి తెలుసన్నారు. మాడపాటి హనుమంతరావు, గొట్టిపాటి బ్రహ్మయ్యలాంటి గొప్ప వ్యక్తులు అధ్యక్షులుగా వ్యవహరించిన పెద్దల సభకు ఉన్నత స్థితి ఉండేదన్నారు. శాసన మండలి ఔన్నత్యం కాపాడే వారు శాసన మండలికి వెళ్లేవారన్నారు. వైసీపీ హయాంలో దువ్వాడ లాంటి వాళ్ళు శాసన మండలికి వెళ్లిన పరిస్థితిలో ఇక నుంచి మళ్ళీ అత్యున్నత వ్యక్తులను పెద్దల సభకు పంపాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. సుదీర్ఘ కాలం శాసన సభ్యునిగా, మంత్రిగా పనిచేసి, విద్యాసంస్థల నిర్వాహకునిగా, న్యాయవాదిగా, విద్యార్థి నేతగా, విద్యావేత్తగా, సమాజం పట్ల సానుకూల దృక్పథం కలిగిన వ్యక్తిగా, సమాజంలోని అన్ని సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తిగా గుర్తింపు కలిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పట్టభద్రులు సంపూర్ణ మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను వేధించిన జగన్మోహనరెడ్డి ని ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు. ఒకటో తేదీ జీతాలు అడిగిన ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేశారన్నారు. విద్యావంతుడైన ఆలపాటి రాజాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక సైకో అబద్దాలకోరు అయిన జగన్ ఇప్పుడు బయటకు వచ్చి తాను నీతివంతుడిని చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీని చిత్తుగా ఓడించిన ప్రజలు ఇక నుంచి వచ్చే ప్రతి ఎన్నికలోను వైసీపీని అదే స్థాయిలో ఓడించాలని కోరారు. పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బీజేపీ నియోజకవర్గ నాయకులు తుంగల వెంకటగిరి, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీ.పీ.ఆర్.టీ.యూ జిల్లా అధ్యక్షులు జీవీఎస్ పెరుమాళ్లు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ పెద్దలు పంద్రాజు లంకమ్మ ప్రసాద్, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు ప్రసంగించారు. పెద్దసంఖ్యలో కూటమి నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# క్రీస్తు జీవితం త్యాగానికి నిదర్శనం

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి ప్రతి వ్యక్తి జీవితంలో ప్రేమ, కృతజ్ఞత, ప్రధానంగా తీసురావడానికి ఎల్లప్పుడు కృషి చేస్తే జీవితం, ఒత్తిడి ఆందోళన తగ్గుతాయి. ప్రతి మానవునిలో ప్రేమ, క్షమాగుణం మానవ జీవితాన్ని మారుస్తాయని తెలియజేశారు. సత్యమునకు, విశ్వాసమునకు మాటలకు విధేయులుగా ఉండాలి ఐకమత్యం, శ్రద్ధ స్నేహం కలిగి ఉండాలి. ఎల్లప్పుడు నిజాన్ని మాట్లాడాలి. చెడును విడిచి మంచి మార్గంలో నడవాలని క్రీస్తు జీవితం త్యాగానికి నిదర్శనం అని ఉద్ఘాటించారు. విద్యార్థులు క్రిస్మస్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ స్కిట్ లు, నృత్య ప్రదర్శనలు చేశారు. వివిధ రకాల వేషధారణలు ధరించి క్రిస్మస్ గొప్పతనాన్ని వ్యక్త పరిచేలా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం. యం.మురళి కృష్ణ, ఆర్. ఐ జె.రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పింద్రాల పుల్లయ్యకి నామినేటెడ్ పోస్టుకు ఇవ్వాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటినుండి ఎన్టీఆర్ మీద అభిమానంతో నేటి వరకు పార్టీలో కొనసాగుతూ చంద్రబాబు నాయుడు చేస్తున్న రాష్ట్ర అభివృద్ధికి జేజేలు పలుకుతూ పార్టీలో కొనసాగుతున్న వ్యక్తి పింద్రాల పుల్లయ్య అన్నారు. ఎస్టీ కోటాలో నామినేటెడ్ పోస్ట్కి అర్హత కలిగిన వ్యక్తి పుల్లయ్యని టీడీపీ ఎస్టీ సెల్ నాయకులు జటావతు రామారావు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గాంధీ నగర్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పింద్రాళ్ల పుల్లయ్య పార్టీ పెట్టినప్పుడు నుండి నేటి వరకు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీని బలోపేతం చేస్తూ విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామ పార్టీ ప్రెసిడెంట్గా, పంచాయతీ వార్డు మెంబర్గా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడుగా, తాడేపల్లి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ కమిటీ మెంబర్గా, కంకిపాడు గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్తగా, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడుగా పార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా పార్టీకి అధిక సేవలు అందించారు. పార్టీకి సేవ చేస్తూ సామాజిక స్పృహతో అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న పుల్లయ్య ఇప్పటివరకు పార్టీ నుండి ఎలాంటి నామినేటెడ్ పోస్టులు ఆశించలేదు అన్నారు. రాష్ట్రంలో ఎస్టీ వర్గాల కోసం అనేక సేవా కార్యక్రమాలు పార్టీ అభివృద్ధి కి నిరంతరం కృషి చేశారు. ఎస్టీ సెల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అటువంటి వ్యక్తికి ఎస్టీ చైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా పార్టీ కి గుర్తింపు వస్తుందని జటావతు రామారావు అన్నారు. మంత్రి లోకేష్ నీ పుల్లయ్య కలిసినప్పుడు తప్పకుండా ఈసారి మీకు న్యాయం చేస్తామని తాత పార్టీ స్థాపించిన దగ్గర నుండి నేటి వరకు సేవలందిస్తున్నారని అన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుల్లయ్యకి అవకా శం ఇస్తారని విజ్ఞప్తి చేస్తున్నామని మీడియా ముఖంగా తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో స్వర్ణకుమారి మురళీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## సంజా ఉత్సవ్ ఎస్ హెచ్ జి మేళా పోస్టర్ విడుదల

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో సంజా ఉత్సవ్ ఎస్ హెచ్ జి మేళ 2024, పోస్టర్ను అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అధికారులతో లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు డిసెంబర్ 26 నుండి 30, 2024 వరకు ఈ మేళా ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళా లో స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు, పటమట లోని మేరీస్ స్టెల్లా కాలేజ్ ఇండోర్ స్టేడియం విజయవాడలో ప్రదర్శించటమే కాకుండా అమ్మకానికి కూడా కలవని తెలియజేశారు. ఈ మేళా లో 100కు పైగా చేనేత, స్వదేశీ ఉత్పత్తుల స్టాల్ ఉండబోతున్నాయి అన్నారు. కేవలం ప్రదర్శన, అమ్మకాలు కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, కిడ్స్ ప్లే, ఫుడ్ కోర్ట్ కలవని కమిషనర్ తెలియజేశారు. కావున ప్రజలందరూ ఈ మేళా లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో పిఓయుసిడి వెంకట నారాయణ, టెక్నికల్ ఎక్స్పర్ట్స్ ఫణి కుమార్, సుజాత, రవిశంకర్, సి ఓ శ్రీనివాస్, ఎం ఐ ఎస్ లక్ష్మి నారాయణ, పాల్గొన్నారు.

## భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** భవాని దీక్ష విరమణల కోసం వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. మంగళవారం ఉదయం భవాని దీక్ష విరమణ విధులు నిర్వహిస్తున్న అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సిబ్బంది మొత్తం మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవాని దీక్షల విరమణ సందర్భంగా భక్తులకు త్రాగునీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇప్పటివరకు 6,50,000 బాటిళ్లను 6,30,000 వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారని తెలిపారు. ముఖ్యంగా 42 వాహనాలతో, 1400 పారిశుధ్య కార్మికులతో ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ చేసుకుంటూ ప్రతిరోజు 100 టన్నుల వ్యర్ధాలను తొలకిస్తున్నారని ప్రత్యేకించి భవాని దీక్ష విరమణ దుస్తుల వ్యర్థాలు ఇప్పటివరకు 40 టన్నులు తీశారని తెలిపారు. ఆరు ప్రదేశాలలో ఉచిత చెప్పులు, సామాన్లు భద్రపరచు క్లోక్ రూమ్లలతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటున్నామని, 15 ప్రాంతాలలో 200 మొబైల్ టాయిలెట్ల ద్వారా భవానీలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తున్నారని, నిత్యం త్రాగునీటి సరఫరా ని ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి గంటకి నివేదికను సేకరిస్తూ స్టాక్ లను నింపుకుంటున్నారని తెలిపారు.

## నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యాన చంద్ర నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలను మంగళవారం ఉదయం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల కోరిక ఏదీ అసంపూర్ణంగా మిగిలిపోకూడదని, ఏ కల నెరవేరకుండా ఆగిపోకూడదని, ఈ క్రిస్మస్ అందరికి అంతులేని ఆనందాన్ని ఇవ్వాలని, ప్రజల హృదయంలోని ప్రతి కల నెరవేరాలని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ క్రిస్మస్ నగర ప్రజలందరి జీవితంలో ప్రేమ, ఆనందం, సంతోషాన్ని ఇవ్వాలనీ, ప్రశాంతతను, మరపురాని జ్ఞాపకాలను అందించాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మ దయ ఉంటే అందరి దయ ఉన్నట్లే...



**మచిలీపట్నం మేజర్ న్యూస్** : పెడన పట్టణంలో పైడమ్మ తల్లి ఉత్సవాలు ఆదివారం 11వ రోజు ఘనంగా ముగిశాయి. అమ్మదయ ఉంటే అందరి దయ ఉన్నట్లేనని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. ఆదివారం లంకిశెట్టి బాలాజీ మచిలీపట్నం 15వ వార్డు కౌన్సిలర్ లంకిశెట్టి వనజ దంపతులు పైడమ్మ తల్లికి సారె పసుపు కుంకుమ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది లంకిశెట్టి దంపతులను ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ పోలీస్ వారు ముందస్తు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. రెవెన్యూ, మున్సిపల్, ఆరోగ్య శాఖ వారు సమన్వయం తో పనిచేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం కూడా అభినందనీయం అన్నారు ఆలయ ఈ.వో తిక్కిశెట్టి రామ్మోహన్ రావు, ఉత్సవ కమిటీ సభ్యులు చక్కటి సమన్వయంతో ఆలయం లో పరిశుభ్రత పాటిస్తూ భక్తులకు చక్కటి దర్శనాన్ని కలిగించారని బాలాజీ అన్నారు దేవాలయం చుట్టూ ప్రహరీ గోడల నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉందని అందుకు దేవాదాయ శాఖ తగిన నిధులను మంజూరు చేయాలని బాలాజీ కోరారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

### 5లీటర్ల పులిసిన బెల్లం ధ్వంసం



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** కృత్తివెన్ను మండలం చినగొల్ల పాలెం గ్రామంలో నాటుసారా స్థావరాలపై ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ నిర్వహించిన తనిఖీలలో 500 లీటర్ల పులిసిన బెల్లం పూట ధ్వంసం చేసి ఐదు లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నట్లు బంటుమిల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ వై.జి.వి.రమణ వెల్లడించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ విజయవాడ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా మచిలీపట్నం అసిస్టెంట్ ఎక్సైజ్ శాఖ సూపరిటెంట్ సి. భార్గవ్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అసిస్టెంట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపర్నెంట్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ తన సిబ్బంది, ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ తన సిబ్బంది, మచిలీపట్నం భీమవరం ఈఎస్టిపి సిబ్బంది నరసాపురం, బంటుమిల్లి ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది కలిసి కృత్తివెన్నుమండలం చిన్న గొల్లపాలెం గ్రామంలో తనిఖీలు నిర్వహించి నాటుసారా తయారీకి వినియోగించే 500 లీటర్ల బెల్లపు పూటను ధ్వంసం చేసి ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ రమణ తెలిపారు.

## క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకుంటున్నారు



**గన్నవరం, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గన్నవరం నియోజకవర్గ ప్రజలకు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఏసుప్రభువు చూపిన మార్గం శాంతి, సహనం,ప్రేమ మార్గాలలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. ఈ క్రిస్మస్ పండగ మీ జీవితాల్లో కొత్త పుంతలు తొక్కాలని అన్నారు. ఏసుప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని. ప్రతిఒక్కరూ ఆనందంగా జీవించాలని ఆ ప్రభువును వేడుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏసుక్రీస్తు దీవెనలు ఎప్పుడు ఉండాలని, రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## రూ.15 వేల విలువగల వాటర్ ప్యూరిఫైయర్ వితరణ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఘంటసాల పాలెం మండల పరిషత ప్రాథమిక పాఠశాల కు పాఠశాలలో చదువుతున్న గొరుముచ్చు కార్తికేయ, పుట్టిన రోజు సందర్భముగా తల్లిదండ్రులు గారుముచ్చు శివ నాగరాజు, గీతాభవాని దంపతులు రూ 15 వేల విలువైన వాటర్: ప్యూరిఫైయరెను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్ శివశంకరరావు, పాఠశాల ఉపాధ్యాయులు రావి. రాజశేఖర్, కె. శ్రీహరి పాల్గొన్నారు.

# ఈనెల 28న జిల్లాలో పర్యటించనున్న ఏక సభ్య కమిషన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలతో పాటు నూజివీడు కైకలూరు మండలాలకు చెందిన ప్రజలు, వ్యక్తులు, సంస్థలు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకుల నుండి అభిప్రాయాలు, విజ్ఞప్తులు, వినతులు స్వీకరణ.ప్రజాభిప్రాయం సేకరించనున్న విశ్రాంత ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్.ఈ నెల 28వ తేదీన ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్ జిల్లాలో పర్యటించనుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూల్ కులాల ఉప-వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ జిల్లాలో పర్యటించనుందన్నారు, విశ్రాంత ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఈనెల 28వ తేదీ శనివారం జిల్లాలలో పర్యటించనుందన్నారు. పర్యటనలో భాగంగా మచిలీపట్నం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాలలోని ఉప కులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై సంబంధిత పూర్వపు జిల్లా, జిల్లా నుండి నూతనంగా ఏర్పడిన జిల్లాలకు సంబంధించిన వ్యక్తులు, సంస్థల నుండి కమిషన్ నేరుగా మెమొరాండం, విజ్ఞప్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, నూజివీడు కైకలూరు మండలాలకు చెందిన ప్రజలు, వ్యక్తులు, సంస్థలు,ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకుల నుండి అభిప్రాయాలు, విజ్ఞప్తులు, వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కమిషన్ కు నేరుగా సమర్పించలేనివారు తమ విజ్ఞప్తులను గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయం, విజయవాడలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ వారి కార్యాలయంలో మెమొరాండం ఇవ్వవచ్చని అన్నారు. ఇంకా అక్నాలెడ్జ్మెంట్తో కూడిన పోస్టు లేదా omcscsubclassification@gmail.com అనే ఈమెయిల్ ద్వారా 2025 జనవరి 9 వరకూ తమ విజ్ఞప్తులను సమర్పించుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆ ప్రకటనలో తెలిపారు.

## విజ్ఞాన్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్



**జగ్గయ్యపేట, డిశంబర్ 24, మేజర్ న్యూస్ :** పట్టణంలో విజ్ఞాన్ హై స్కూల్‌లో సెమి క్రిస్మస్ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా, కన్నుల పండుగగా జరిగాయి. స్థానిక కాకాని నగర్ చెందిన ఎల్ఈఏఫ్ చర్చి పాస్టర్ కె.శ్యాంసన్ ముఖ్య అధితి రావడం జరిగింది.ఈ సందర్బంగా దైవజనులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ యేసు తనను తాను తగ్గించుకొని మానవ రూపంలో జన్మించి, లోక రక్షణ కోసం మనుషుల పాపములను క్షమించారని ఆయన అన్నారు. యేసు ప్రేమ, దయ, కరుణ కు ప్రతిరూపమని, యేసు చూపిన జీవిత విధానాన్ని అవలంబిస్తూ జీవితం సాగించినపుడే మనం క్రైస్తవులుగా పిలవబడతామని, ఎదుటి వారిని ప్రేమించటమే క్రైస్తవత్వం అని, ప్రపంచం యావత్తు ఘనంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ అని అన్నారు.అనంతరం స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ తమ పాఠశాలలో అన్ని మతాల పండుగలకు సమాన ప్రాధాన్యమిస్తూ వేడుకలు నిర్వహిస్తామని, ప్రపంచంలో అందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, ఈ సందర్భంగా విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన మరియ మాత, క్రిస్మస్ తాతలు, దేవదూతలు, గొర్రెల కాపరు లు వేషదారణలు, క్రైస్తవ భక్తి గీతాల సాంస్కృతిక కార్యక్రమాలు బాగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామికి వెండి పాదాలు సమర్పణ



**పెడన,మేజర్ న్యూస్ :** స్థానిక బస్టాండ్ సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామికి వెండి పాదాలు సమర్పించారు. ఈ మేరకు పెడన పట్టణంలో స్థానిక కొత్త పేట వాస్తవ్యులు పేరక నాగేంద్ర రావు శేషు కుమారీ, పెద్ద కుమారుడు జానకీ రామానంద్ రూప, దంపతులు బస్టాండ్ వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి వారికి (సుమారు 50,000/- ) వెండి పాదుకలు వారి గృహం లో పూజా క్రతువులు నిర్వహించి మేళతాళాలతో పుర వీధుల్లో ఊరేగింపు గా వెళ్లి స్వామివారికి సమర్పించినారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ అగస్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్,భక్తుల, స్థానికులు తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులో దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం



**పెడన, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను 45 రోజుల్లో పరిష్కరిస్తామని ఇన్చార్జి తాసిల్దార్ కే. అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు మండల పరిధిలో ఉరిమి, లంకల కలవగుంట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులో పట్టాదారు పాసుపుస్తకాల కోసం 6 దరఖాస్తులు, వివిధ భూ సమస్యలపై 7 దరఖాస్తులు,వచ్చాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పంచకర్ల సురేష్,టిడిపి నాయకులు, రెవిన్యూ అధికారులు, సచివాల అధికారులు, పంచాయితీ అధికారులు, తదితరులు ఉన్నారు.

## పెండింగ్ కేసుల చలానాలు తక్షణమే చెల్లించాలి





**కంచికచర్ల డిసెంబర్ 24 మేజర్ న్యూస్ :** స్థానిక నెహ్రూ సెంటర్లో వాహనాలను ఎస్ఐ సిబ్బంది తో కలిసి మంగళవారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. గతంలో వాహనాలపై నమోదైన కేసులకు సంబంధించిన చాలానాలను తక్షణమే కట్టాలని ఎస్ ఐ రాజు సూచించారు.వాహనాల పై పెండింగ్‌లో ఉన్న చలానాలు ఫోన్ ద్వారా గాని,మీసేవ ద్వారా కట్టుకునే అవకాశం ఉందన్నారు. వెంటనే చలనాలు చెల్లించాలని వాహనదారులకు ఎఫ్ ఐ తెలిపారు. మండల కేంద్ర పరిధిలోని వాహనదారులకు పోలీసువారి తనిఖీలలో చలానాలు పెండింగ్ ఉన్నట్లయితే వాహనాలను తప్పనిసరిగా సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్, అతివేగంగా డ్రైవింగ్ చేయరాదని సూచించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా భద్రత నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించు కోరాదని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా రోడ్డు నియమ నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా కఠినమైన చర్యలకు గురవుతారన్నారు.

## 26న వంగవీటి మోహన్ రంగ 36వ వర్ధంతి



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో మంగళవారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో డిసెంబర్ 26న వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా వారి ఆశయాల సాధనకై పట్టణంలోని కోదాడ రోడ్‌లో వంగవీటి మోహన్ రంగా విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన, పలుసేవ కార్యక్రమాలు చేయబోతున్నాం అని పట్టణ వైస్సార్సిపి పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి వంగవీటి మోహన రంగా అభిమానులు, సనుభూతిపరులు, ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ సోదరులు, కాపు సోదరులు, అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము అని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, చిల్లకల్లు మాజీ సమితి అధ్యక్షులు, జగ్గయ్యపేట మాజీ జడ్పిటిసి సభ్యులు కనపర్తి శేషగిరిరావు, వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, బలుసుపాడు సర్పంచ్ సూరిబాబు, నంబూరు రవి, మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, పెంటి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి నాగబాబు, జగ్గయ్యపేట క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ఆనంద్ పాల్, మన్నె అప్పారావు, గోగుల వెంకయ్య, గంగెల్లి వినోద్ కుమార్, వివిధ అనుబంధ విభాగాల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పతాక స్వర్ణోత్సవాల వేడుకలు విజయవంతం చేయండి





మొవ్వ (డిసెంబర్ 24) మేజర్ న్యూస్: కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ, మినిస్ట్రీ ఆఫ్ కల్చరల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్, శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నాట్య క్షేత్రం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళా పీఠంలో నిర్వహించనున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు విజయవంతం చెయ్యాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. మంగళవారం నాట్య క్షేత్రం పూడి కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళా పీఠంలో పతాక స్వర్ణోత్సవాల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు విజయవంతం అయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అతిథులకు, దేశ విదేశాల నుంచి వస్తున్న కళాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కూచిపూడి సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని లక్ష్యంతో నిర్వహిస్తున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు అంతర్జాతీయ ఖ్యాతిని గడించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించే నాట్య ప్రదర్శనలకు రష్యా, కెనడా, అమెరికా, జపాన్, జర్మనీ వంటి దేశాల నుంచి కళకారులు తరలివస్తున్నారని అన్నారు. ముగింపు రోజైనా 29వ తేదీన రెండు వేల మంది పైగా కళాకారులతో మహా బృంద నృత్యం ప్రదర్శన నిర్వహించనున్నామని కలెక్టర్ బాలాజీ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ సీఈవో డాక్టర్ తాడేపల్లి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రామ లక్ష్మణ్, కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు, పతాక స్వర్ణోత్సవాల కమిటీ కన్వీనర్ డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతిరావు, కూచిపూడి కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## హనుమంతపురంలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు

పామర్రు డిసెంబర్ 24 మేజర్ న్యూస్ : పమిడిముక్కల మండలం హనుమంతపురం గ్రామంలో లింగమనేని బాబురావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. స్థానిక బీసీ కాలనీలో లింగమనేని యూత్ ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును నిర్వహించారు. కేవలం 100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల భీమా కల్పిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ప్రతి ఒక్కరు తెలుగుదేశం సభ్యత్వం స్వీకరించాలని ఈ సందర్భంగా బాబురావు కోరారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ : పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రత్యేకమైన ప్రార్థన నిర్వహించి, కేక్ కట్ చేసిన అనంతరం పార్టీ నాయకులకు నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, చిల్లకల్లు మాజీ సమితి అధ్యక్షులు, జగ్గయ్యపేట మాజీ జడ్పిటిసి సభ్యులు కనపర్తి శేషగిరిరావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరూ ఏసుప్రభువు చూపిన మార్గంలో ప్రయనిస్తూ జాలి, దయ, కరుణ కలిగి ఉండాలన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు, నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆ ప్రభు ఆశీస్సులతో ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించిన జగ్గయ్యపేట క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఆనంద్ పాల్ ని వైఎస్ఆర్పి నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, బూడిద నరసింహారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ హఫీజున్నీసా – ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌదవరపు జగదీష్, నంబూరు రవి, మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, పెంటి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి నాగబాబు, మన్నె అప్పారావు, గోగుల వెంకయ్య, గంగెల్లి వినోద్ కుమార్, వివిధ అనుబంధ విభాగాల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఈ ఎఫ్ చర్చి ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్



జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ : మండలంలోని మల్కాపురం గ్రామంలో ఎల్ ఈ ఎఫ్ చర్చి ఆధ్వర్యంలో స్థానిక సంఘ కాపరి టి బాబురావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నూజివీడు ఎల్ ఈ ఎఫ్ పాస్టర్ నెహెమియా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్టమస్ సందేశాన్ని అందజేశారు. ఏసుక్రీస్తు తనను తాను తగ్గించుకొని మానవుల పాప పరిహారార్థం ఈ లోకంనకు వచ్చారని ప్రేమ, దయ, కరుణకు ప్రతిరూపం ఏసుక్రీస్తు అని ఈ క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. అనంతరం ప్రేమ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి ఎల్ఈఎఫ్ పాస్టర్లు శాంసన్, రాజారావు, విశ్వాసులు, సంఘస్తులు పాల్గొన్నారు.

## 27న కరెంటు చార్జీల బాదుడుపై పోరుబాట



జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీన జరిగే కరెంట్ చార్జీలు బాదుడుపై వైయస్ఆర్ సీపీ పోరుబాట పోస్టర్ ను నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, చిల్లకల్లు మాజీ సమితి అధ్యక్షులు, జగ్గయ్యపేట మాజీ జడ్పిటిసి సభ్యులు కనపర్తి శేషగిరిరావు ఆవిష్కరించారు. 27న నియోజక వర్గాలలో కరెంట్ ఛార్జీలు తగ్గించాలని విద్యుత్ శాఖ అధికారుల కార్యాలయాల వద్ద వినతిపత్రం అందజేత, స్థానిక సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం జరుగును. కరెంట్ చార్జీలు పెంచను ఇంకా తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ప్రజలపై రూ.15,485.36 కోట్లు భారం మోపిన నారా చంద్రబాబు నాయుడు, ఆయన మోసాన్ని ఎండగడుతూ ప్రజలతో కలిసి వైయస్ఆర్సీపీ డిసెంబరు 27న ఉద్యమం జరుగును. నియోజకవర్గంలోని ప్రజలంతా కలిసి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటూ మీడియా పత్రిక ప్రకటనద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, బూడిద నరసింహారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌదవరపు జగదీష్, బలుసుపాడు సర్పంచ్ సూరిబాబు, నంబూరు రవి, మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, పెంటి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి నాగబాబు, వివిధ అనుబంధ విభాగాల పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో కొమ్మారెడ్డి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



బంటుమిల్లి మేజర్ న్యూస్ : ఈనెల 22న కాకినాడ ఇందిరాపాలెం విక్టోరియా ప్రోటోకాన్ కరాటే అసోసియేషన్ ఇండియా వారిచే నిర్వహించిన 3వ ఇన్విటేషన్ నేషనల్ ఓపెన్ షిప్ 2024 నిర్వహించారు. రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో కొమ్మారెడ్డి విద్యార్థులు ఇద్దరు పాల్గొని వివిధ భాగాల్లో పథకాలు సాధించారు. 9 సంవత్సరాల కాటా విభాగంలో 4వ తరగతి విద్యార్థి కే.ఎల్.జి.ఎస్ హర్షిణి మొదటి స్థానం, 8 సంవత్సరాల కాటా విభాగంలో మూడవ తరగతి విద్యార్థి ఎం. సాయివెంకటసూర్య ద్వితీయ స్థానం సాధించారు. ఇంతటి అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ కె.ఎస్.వి.జి శోభ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు కరాటే కోచ్ ఎస్. వెంకటేశ్వరరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పలువురు తల్లిదండ్రులను పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు మేజర్ న్యూస్ : పామర్రు నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు అందజేశారు. పమిడిముక్కల మండలం గోపువానిపాలెం గ్రామంలో నిత్య ప్రార్థన సన్నిధి సహవాసం చర్చి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు అందించారు. అలాగే పామర్రు మండలం అడ్డాడ గ్రామంలోని క్రైస్ట్ ప్రేయర్ టెంపుల్ ఆవరణలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్‌తో కలిసి ఆయన ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి చిన్నారులకు అందించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

### చికిత్స పొందుతూ ఆసుపత్రిలో కన్నుమూత

పామర్రు డిసెంబర్ 24 మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు కన్నుమూశాడు. పమిడిముక్కల మండలంలోని తాడంకి గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. పమిడిముక్కల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడంకి గ్రామానికి చెందిన డయాసిస్ టెక్నీషియన్, హోటల్ నిర్వాహకుడు ఆరేపల్లి సత్య నరేంద్ర వరప్రసాద్ (37) కారు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. ఈనెల 21న శనివారం రాత్రి స్నేహితుడు మంజుగుల శ్రీనివాసరావుతో కలిసి యాక్టివా పై తాడంకి గ్రామం నుంచి గోపువానిపాలెం వైపు బయలుదేరారు. జాతీయ రహదారిపై ఎస్సీ కాలనీ ఎదురుగా రోడ్డు కటింగ్ వద్ద రోడ్డు దాటే క్రమంలో విజయ వాడ నుంచి మచిలీపట్నం వైపు వెళుతున్న కారు వేగంగా వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో సత్య నరేంద్ర వరప్రసాద్ కు బలమైన గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 లో విజయవాడ తరలించారు. తలకు బలమైన గాయమై రక్తం గడ్డ కట్టడంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మరణించాడు. మంగళవారం పోస్టుమార్టం జరిపించి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తి చేశారు. సత్య నరేంద్ర వరప్రసాద్ మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. కుటుంబసభ్యులు, స్నేహితులు కన్నీటి వీడ్కోలు పలికారు. గాయాల పాలైన శ్రీనివాసరావు చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పమిడిముక్కల ఎస్సై శ్రీను తెలిపారు.

## శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే



పామర్రు డిసెంబర్ 24 మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అగ్రి మిషన్ వైస్ చైర్మన్‌గా మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు. తాడేపల్లిలోని సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి








**చట్టం వినియోగానికి సాంకేతిక పరిజ్ఞానం జోడించాల్సి ఉంది**

**గ్రామ, పట్టణ స్థాయిల్లో విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించాలి**

**24 గంటల్లోపే రైతు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ**

**దిగ్విజయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ**

**ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటే జరిగే మోసాలను సులువుగా అరికట్టవచ్చని ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కు చట్టంపై రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులతోపాటు సౌకర్యాలు గురించి, అవగాహన తీసుకురావలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవ చట్టంలో ప్రతి ఏడాది అనేక మార్పులు తీసుకుంటున్నామన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఈ చట్టం పై ప్రజల్లో అవగాహన లేదన్నారు. వినియోగదారులకు ఈ చట్టం పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు.

ఈ ఏడాది వినియో గదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం ఇతి వృత్తంగా తీసుకున్నారన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా వస్తువులు తయారు చేసిన ప్పుడు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునేవాళ్ళన్నారు. ఇప్పుడు అ పరిస్థితి లేదని, వినియోగదారుల చట్టాలను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. ఇది ప్రతి ఒక్క వినియోగదారులు ఉపయోగించుకోవా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఇబ్బందులను గుర్తించి వాట్సాప్ ద్వారా రైతుల వద్ద నుండి 22,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వారికి 48 గంటల్లో నగదు వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేశామన్నారు. కాని అనుకున్న దానికన్నా ముందు గానే రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే రూ.5,300 కోట్లు జమ చేసామన్నారు. అదేవిధంగా దీపం-2 పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసినప్పుడు అనేక ఇబ్బందులు ఉన్నా, వినియోగదారులకు అనుకున్న సమయానికే 75,00,000 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గతం లో చిన్న చిన్న షాప్స్‌లో మనకి ఎక్స్చేంజ్ ఆఫర్ ఉండేది కానీ అలా ఇప్పుడు లేదన్నారు. ప్రతి పౌరుడికి రక్షణ తో పాటు గౌరవం కూడా ఇవ్వాలన్నారు. మన ప్రధాన హక్కులు మనం ఇపుడు మర్చిపోతున్నామన్నారు. ఈ చట్టం గురించి మనం లోతుగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలన్నారు.

మహిళలకు చట్టం పై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నుండి వినియో గదారుల పరిరక్షణకు చట్టం తీసుకు రావడం గొప్ప కాదని, చట్టాన్ని క్షేత్రం స్థాయిలో ప్రజల ముందుకు తీసుకువెళ్ళినపుడే దానికి న్యాయం జరుగుతుం దన్నారు. చట్టాన్ని గ్రామ, మండల, రాష్ట్ర స్థాయిలో అవగాహన కల్పించంచ డమే కాకుండా కమిటీలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. వ్యాపారస్తులు సేల్స్ పెంచుకోవడానికి తప్పుడు ప్రచారం చేస్తారని, అలాంటి వాటిని కట్టడడిచేయాలంటే చట్టం పై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకొవాలన్నారు. జిల్లాల్లో ఫుడ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసే విధంగా ముఖ్య మంత్రితో చర్చించి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఫుడ్ కమీషన్ ఛైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పేద బలహీన వర్గాలను ఆదుకునే విధంగా వినియోగదారుల చట్టంలో మార్పులను పొందుపరిచార న్నారు. వినియోగదారుడికి నష్టం జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకువచ్చినాయన్నారు. ఏ చిన్న విషయంలో అయినా వినియోగదారుడు నష్టపోతే ఫిర్యాదు చేయవచ్చునన్నారు. రెండు సంవత్సరాల వరకూ ఫిర్యాదు చేయవచ్చున్నారు. చట్టంపై అవగాహన లేకపోవడం వలన అనేకమంది వినియోగదారులు మోసపోతున్నారన్నారు. విద్యార్థులు మన దేశ భావి భారత పౌరులని వీరు చట్టంపై అవగాహనా పెంచుకోవాలన్నారు. టాక్స్ అనేది ప్రభుత్వానికి ఒక ఆదాయ వనరుగా ఉంటుందని దీనిపై నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. వినియోగదారుల హక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో వినియో గించుకోవాలన్నారు.

పౌర సరఫరాల శాఖ కమిషనర్ జి. వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది వినియోగదారుల హక్కుల కోసం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వినియోగదారుల హక్కులపై అవగాహనా కోసం అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనేకమైన పోటీలు నిర్వహించామన్నారు. వినియోగదారుల హక్కులను విరివిగా తీసుకు వెళ్ళడానికి టెక్నాలజీని ఆయుధంగా వాడుకోవాలని, ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం ఇందులో ఉండాలన్నారు. జిల్లా వినియోగదారుల ఫోరమ్ ఛైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ వినియోగదారులు హక్కులతో పాటుగా బాధ్యతలు కూడా తీసుకోవాలన్నారు. రెండున్నర సంవత్సరాల్లో జిల్లాలో రూ. 7 కోట్ల పరిహారాన్ని అందించామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారుల హక్కు చట్టంపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత మంత్రి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు.. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజషన్ సభ్యులకు మంత్రి చేతుల మీదుగా అవార్డు మెమెంటో అందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిధి మీనన్, బిఐఎస్ జేడి రమాకాంత్, సివిల్ సప్లైస్ అధికారులు ప్రసాద్, పాపారావు, లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999

